19.1.2004

ఆర్‌బిఐ / 2004/19

డిసిఎమ్( ఎన్ఇ) నెం. 310/08.07.18/2003-04

ఛైర్మన్, ఎస్‌బిఐ మరియు

అన్ని కరెన్సీ చెస్టు నిర్వాహక శాఖల

ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌లకు

ఆర్యా

**నోట్లు, నాణేలకు మార్పిడి మొదలగు వాటికోసం**
**ప్రజలకు వసతులు కల్పించడం**

భారతీయ రిజర్వు బ్యాంకు ప్రజలకు కరెన్సీ, నాణేల పంపిణీ, మార్పిడి వంటి సేవలను అందిస్తోందన్నది మీకు తెలిసిన విషయమే. మా ప్రాంతీయ కార్యాలయాలు వివిధ విలువగల తాజా/మంచి నోట్లను, నాణేలను జారీ చేస్తున్నాయి. నలిగిననోట్లను మార్పిడి చెస్తున్నాయి. చినిగిన నోట్ల విలువ నిర్ధారణ చేస్తాయి. నాణేలను, నోట్లను లావాదేవీలకు లేదా మార్పిడికి స్వీకరిస్తున్నాయి. ఈ సేవలను విస్తరించాలని అధిక సంఖ్యలో కరెన్సీ చెస్టులను, చిన్న నాణేల డిపోలను ప్రభుత్వరంగ, ప్రయివేటురంగ బ్యాంకులలో కొన్ని విదేశీ బ్యాంకులలో తెరిచేందుకు అనుమతించాం. నలిగిన/చినిగిన నోట్ల విలువ ఆర్‌బిఐ (నోటు రిఫండ్) నియమాల ప్రకారం నిర్ణయించేందుకు ప్రభుత్వరంగ బ్యాంకులకు, కరెన్సీ చెస్టులున్న ఇతర బ్యాంకులకు పూర్తి అధికారాన్నిచ్చాము.

2. ఇటీవలి కాలంలో తాజా నోట్లను నాణేలను స్వేచ్ఛగా తగినంత పరిమాణంలో కరెన్సీ చెస్టులలో లభించేలా వాటి ద్వారా చెస్టులేని బ్యాంకు శాఖల్లో పంపిణీ అయ్యేలా పలుచర్యలు చేపట్టాం. ఇంకా కరెన్సీ చెస్టులలో పేరుకు పోయిన నలిగిన నోట్లను తొలగించడంతోపాటు చాలినంత అవస్థాపన వసతి కల్పించి నిరంతరం కరెన్సీ చెస్టలలోని నలిగిన నోట్లను మెరుగయిన భద్రతా నిఘాకింద కరెన్సీ వెరిఫికేషన్ మరియు ప్రాసెసింగ్ సిస్టమ్ ద్వారా తొలగిస్తున్నాం.

3. విస్తృత ప్రాతిపదికన వినియోగదారు సేవలను అందించి

(1) అన్ని విలువల్లో నాణేలు, తాజా/మంచి నాణ్యతగల నోట్లు లభింపచేసి ప్రజల డిమాండ్ తీర్చడానికి

(2) నలిగిననోట్ల మార్పిడి కోసం

(3) చినిగిన/నలిగిన నోట్ల విలువ నిర్ధారణకు

(4) లావాదేవీలకు లేదా మార్పిడికి నాణేలను, నోట్లను అంగీకరించదానికి సంభందిచిన సేవలను విస్తుృత పరచడానికి దేశంలో కరెన్సీ చెస్టులు నిర్వహించే బ్యాంకులు ఈ సేవలు చురుగ్గా అందించాలని, ప్రజలకు అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. కేవలం ఈ సేవలకోసం ప్రజలు భారతీయ రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలను సందర్శించనవసరం లేదని, మీ శాఖల్లో ఈ సేవలు లభిస్తాయని విస్తృతంగా ప్రజలకు సమాచారం అందజేయండి.

4. అందినట్లు తెలియజేయండి.

మీ విధేయుడు

(పి.కె. బిశ్వాస్)